నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

గురువారం 14 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 14, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు : 8 PAGES


# తల 'సిరి' భేష్




## రాష్ట్ర తలసరి ఆదాయంలో ఆరో స్థానంలో యాదాద్రి జిల్లా

## స్థూల జిల్లా దేశీయోత్పత్తిలో నల్లగొండకు ఐదో స్థానం

### ఎట్ ఏ గ్లాన్స్ రిపోర్ట్‌లో వెల్లడి

తలసరి ఆదాయంలో యాదాద్రి భువనగిరి జిల్లా భేష్ అనిపించుకుంది. రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచి రికార్డు నెలకొల్పింది. 2021-22 లెక్కల ప్రకారం తలసరి ఆదాయం రూ. 1,46,265 నమోదైంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎట్ ఏ గ్లాన్స్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ఇక ఉమ్మడి జిల్లాలో నల్లగొండ ఎనిమిదో స్థానంలో నిలిచింది. ఈ జిల్లాలో తలసరి ఆదాయం రూ. 1,38,093గా నమోదైంది. రూ. 1,12,555 తలసరి ఆదాయంతో 16వ స్థానంలో సూర్యాపేట నిలిచింది. రంగారెడ్డి జిల్లా రూ. 4,74,404 తలసరి ఆదాయంతో మొదటి స్థానంలో నిలిచింది. కాగా ఒక భౌగోళిక ప్రాంతంలో వ్యక్తి సంపాదించిన డబ్బు మొత్తాన్ని కొలవడమే తలసరి ఆదాయం. ఒక నిర్దిష్ట ప్రాంతంలో సగటున వ్యక్తి ఆదాయాన్ని అర్థం చేసుకోవడానికి, ఆ ప్రాంతం జీవన నాణ్యతను పరిశీలించడానికి తలసరి ఆదాయాన్ని ఉపయోగిస్తారు.

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ)

**జీడీడీపీలో మెరుగైన స్థానం..**

స్థూల జిల్లా దేశీయోత్పత్తిలో ఉమ్మడి జిల్లా మెరుగైన స్థానం సంపాదించింది. రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా ఐదో స్థానంలో నిలిచింది. నల్లగొండ స్థూల జిల్లా దేశీయోత్పత్తి రూ. 26,965 కోట్లుగా నమోదైంది. రూ. 14,889 కోట్లతో

మిగతా 3లో...





నల్లగొండ పానగల్‌లో చలిమంట వేసుకుంటున్న చిన్నారులు

# చలి పంజా

## ఉమ్మడి జిల్లాలో 17 డిగ్రీలకు చేరిన కనిష్ఠ ఉష్ణోగ్రతలు

- వారం రోజుల్లో 5 డిగ్రీలు తగ్గుదల
- అల్పపీడన ప్రభావంతో పెరిగిన చలిగాలులు
- స్వెటర్లకు పెరుగుతున్న గిరాకీ
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్య నిపుణులు

మధ్య పేజీల్లో..

చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నది. ఉమ్మడి జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వారం క్రితం 21 డిగ్రీలు ఉండగా నేడు 17 డిగ్రీలకు చేరింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33 నుంచి 35 డిగ్రీలు నమోదవుతున్నాయి. ఇటీవల వచ్చిన తుఫాన్ ప్రభావంతో చలిగాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. చలికి ఉదయం, సాయంత్రం ఇండ్ల నుంచి జనం బయటికి వెళ్లేందుకు జంకుతున్నారు. మార్కెట్‌లో స్వెటర్ల కొనుగోళ్లు పెరిగాయి. చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

– తిరుమలగిరి డిసెంబర్ 13

# ఓటు నమోదుకు మరో ఛాన్స్



## 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండే వారికి ఓటు హక్కు

4లో..

- లోక్‌సభతో పాటు పలు ఎన్నికల సందర్భంగా ఏర్పాటు
- ఈ నెల 20 నుంచి మార్పులు, చేర్పులకు అవకాశం
- శని, ఆదివారాల్లో స్పెషల్ డ్రైవ్
- ఫిబ్రవరి 8న తుది జాబితా విడుదల

మరికొన్ని నెలల్లో పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, పురపాలికలతోపాటు, లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం మరోమరు ఓటర్ల జాబితా సవరణ చేపట్టేందుకు సిద్ధమైంది. దానితోపాటు 2024 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన యువతకు కొత్త ఓటురుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ నెల 20 నుంచి జనవరి 5 వరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేపటనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో స్వీకరించనున్నారు. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 1 వరకు శని, అదివారాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8న తుది జాబితా విడుదల చేయనున్నారు.

– నేరేడుచర్ల, డిసెంబర్ 13

# రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు

- ఈ నెల 20వ తేదీన భూదాన్ పోచంపల్లికి రానున్న ద్రౌపది ముర్ము
- హెలిప్యాడ్, భద్రత కోసం స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ డీసీపీ రవికుమార్, అధికారులు

8లో..



భూదాన్ పోచంపల్లిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ రవికుమార్